

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బండి రమేష్‌తో కాంగ్రెస్ నాయకులు

హెచ్‌సీయూ భూముల వివాదంపై బీఆర్ఎస్ రాజకీయం

● కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్

బాలానగర్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): హెచ్‌సీయూ భూముల వివాదంపై విద్యార్థులను ముందుపెట్టి బీఆర్ఎస్ నాయకులు రాజకీయం చేస్తున్నారని కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్‌పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు హెచ్‌సీయూ భూములపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించడంపై వారు బాలానగర్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా వారు దొంగే దొంగ.. దొంగ అన్నట్లు కృష్ణారావు తీరు ఉందన్నారు. గత పదేండ్లలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో చెరువులు, కుంటలు, శిఖం భూములు, చివరకు నాలాలను సైతం వదలకుండా ఎమ్మెల్యే కబ్జా చేశాడని ఆ అవినీతి అక్రమాలను సాక్షాధారాలతో సహా బయట పెడతామని హెచ్చరించారు. యూనివర్సిటీకి చెందిన ఒక్క అడుగు భూమిని కూడా ప్రభుత్వం తీసుకోదని విద్యార్థులు ఈ విషయాన్ని అర్థం చేసుకుని ఆందోళనను విరమించాలని సూచించారు. విద్యార్థులను బలిగొన్న చరిత్ర బీఆర్ఎస్‌దేనని, ఇప్పుడు కూడా హెచ్‌సీయూ విద్యార్థులను వాడుకోవాలని బీఆర్ఎస్ చూస్తుందని వారి మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. బీఆర్ఎస్‌కు ఇక భవిష్యత్తులో పుట్టగతులుండబోవని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్లాకు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

శ్రీరామ నవమికి ఏర్పాట్లు

అల్లాపూర్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఆదివారం శ్రీ రామనవమికి అల్లాపూర్ డివిజన్‌లోని పలు దేవాలయాలలో జరిగే క్రతువుకు విస్తృతంగా సన్నాహాలు చేస్తున్నారు. తులసీనగర్‌లోని శ్రీ పోచమ్మ కనక దుర్గాదేవి సమేత ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఏటా శ్రీరామ నవమికి ఘనంగా సీతారాముల కల్యాణం నిర్వహిస్తామని, అదే తరహాలో ఈ ఏడు కూడా శ్రీ సీతారామ చంద్రుల వారి కల్యాణం, పట్టాభిషేకం ఘట్టాలను కాలనీవాసుల సమక్షంలో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధి కొండల రెడ్డి తెలిపారు. డివిజన్‌లోని మరో పెద్ద కాలనీ గాయత్రీ నగర్ సంక్షేమ సంఘం, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామ నవమికి పెద్ద ఎత్తున కార్యక్రమాలను ప్లాన్ చేశారు. ఉదయం 10:30కు కల్యాణం, సాయంత్రం 5 గంటలకు గాయత్రీ నగర్ వీధుల్లో సీతా రామ, లక్ష్మణ, హనుమాన్ ఉత్సవమూర్తుల ఊరేగింపు జరుపుతామని ఉత్సవ కమిటీ ప్రతినిధి రమణ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



బబ్బూగూడ నాలాను పరిశీలిస్తున్న తూము శ్రవణ్‌కుమార్

బబ్బూగూడ నాలాలో వ్యర్థాలను తొలగించాలి

కూకట్‌పల్లి, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): అకాల వర్షాలతో బబ్బూగూడా నాలా పొంగి ఇళ్లలోకి మురుగునీరు చేరే ప్రమాదం ఉందని మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్ అన్నారు. గురువారం కురిసిన అకాల వర్షంతో రోడ్లన్నీ బురదమయమయ్యాయి. మూసాపేట డివిజన్ పరిధిలో బబ్బుగూడా సమీపంలో ఉన్న కాలనీవాసులు నాలాలో పూర్తిగా చెత్త పేరుకుపోయిందనీ వరదనీరు పొంగి నాలా సమీపంలో ఉన్న ఇళ్లలోకి నీరు వచ్చే ప్రమాదం ఉందని మాజీ కార్పొరేటర్‌కు సమాచారం ఇవ్వడంతో అక్కడకు చేరుకుని బబ్బూగూడా నాలాను పరిశీలించారు. అక్కడ నాలాలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలనీ జీహెచ్ఎంసీ అధికారులకు తెలిపారు. నాలాలో పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు పూడిక తీయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధానకార్యదర్శి తిరుపతి, కాలనీఅధ్యక్షుడు బోడ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మాజీద్, వెంకటేశ్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ కార్యాలయాల్లో కాస్ట్ కటింగ్ షురూ

● హౌస్ కీపింగ్ కాంట్రాక్ట్‌కు ఉద్వాసన

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి) : జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయం, కూకట్‌పల్లి సర్కిల్, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాల్లో కాస్ట్ కటింగ్ షురూ అయింది. ఇక్కడ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న హౌస్ కీపింగ్ కాంట్రాక్టర్‌కు ఉద్వాసన పలికారు. సుమారు 7-10 మంది కార్మికులు ఉపాధి కోల్పోయారు. ఈనెల 3వ తేదీన ఏ కార్యాలయంలో చూసినా ఇదే చర్చ జరిగింది. దీంతో పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులను పిలిపించి కార్యాలయాలను శుభ్రం చేశారు. తాజాగా కాంట్రాక్ట్ తీసేయడం వల్ల సంస్థకు రూ.1.5లక్షల నుంచి రూ.2లక్షల వరకు ఆదా అవుతుందని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటి వరకు ఇంజనీరింగ్ కూకట్‌పల్లి సర్కిల్ ఈఈ నుంచి హౌస్ కీపింగ్ బాధ్యతలను మూసాపేట్ సర్కిల్ ఏఎంవోహెచ్ కార్తీక్‌కు అప్పగించారు.

5, 6 తేదీల్లో రామాలయం రోడ్డు మూసివేత : ఈవో

కూకట్‌పల్లి, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి శ్రీ సీతారామాలయ దేవాలయంలో శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా ఈ నెల 6న శ్రీ సీతారామ స్వామి కల్యాణం జరుగుతున్నందున్న ఈనెల 5, 6 తేదీలలో రామాలయం రోడ్డు పూర్తిగా మూసివేయనున్నట్లు దేవాలయ ఈవో ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. శని, ఆదివారాల్లో రోడ్డు మూసివేస్తున్నందున ప్రజలు, వాహనదారులు సహకరించాలని కోరారు. అదే దారిలో భారీ ఎత్తున ఏర్పాట్లు నిర్వహిస్తున్నామని తెలిపారు.

నడినెత్తిపై ముప్పు

● విద్యుత్ స్తంభాలపై వేలాడుతున్న కేబుల్స్
● పట్టించుకోని అధికారులు
● భయాందోళనలో స్థానికులు

అల్లాపూర్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని విద్యుత్ స్తంభాలపై ఏర్పాటుచేస్తున్న కేబుల్ టీవీ, ఇంటర్‌నెట్, టెలిఫోన్ వైర్లు ప్రమాదకరంగా మారుతున్నాయి. విద్యుత్ స్తంభాలపై కేవలం నాలుగు వరుసలతో మాత్రమే కరెంటు తీగలు ఉంటే.. ఆ స్తంభాలపై 20 నుంచి 30 వరుసలతో కూడిన కేబుల్ వైర్లు వేలాడుతూ కనిపిస్తున్నాయి. అవి ప్రమాదకరంగా మారడంతో అల్లాపూర్ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పలు ప్రాంతాలలో స్తంభాలకు కేబుల్ బండిల్స్ వేలాడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.

వేలాడుతున్న కేబుళ్లు

అల్లాపూర్ డివిజన్‌లోని పలు కాలనీలలో బండిళ్ల కొద్ది కేబుల్స్‌ను స్తంభాలకు, చెట్లకొమ్మలకు కట్టి వదిలేయటంతో స్థానికులు, వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. కేబుల్ టీవీ ఆపరేటర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు తమ వ్యాపారాన్ని పెంచుకునేందుకు కేబుళ్లను ఎడాపెడా వేస్తున్నారు. కేబుళ్ల కోసం ప్రత్యేక స్తంభాలను ఏర్పాటు చేసుకోవాలన్న నిబంధనలను పాటించకుండా విద్యుత్ శాఖ వేసిన స్తంభాలకే కేబుళ్లు కట్టి అటు జీహెచ్ఎంసీ.. ఇటు విద్యుత్ శాఖ అధికారులకు సవాల్ విసురుతున్నారు. ఇండ్ల పైనే కేబుళ్లు ఉండడంతో స్థానికులు విద్యుత్ షాక్ తగులుతుందేమోనని భయపడుతున్నారు. కేబుళ్ల నిర్వహణపై విద్యుత్ శాఖ, జీహెచ్ఎంసీ అధికారులను 'ఆంధ్రజ్యోతి' ప్రశ్నించగా.. ఇరు శాఖల అధికారులు నీళ్ళు నములుతున్నారు. విద్యుత్ స్తంభాలను ఎక్కాలంటే కేబుళ్లు అవరోధాలుగా మారాయని విద్యుత్ సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశాన్ని సీరియస్‌గా పరిగణించి కేబుళ్ల నిర్వహణపై ఉన్నతాధికారులు నియంత్రణా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



ఎస్వీఎన్ కాలనీలోని కూడలిలో స్తంభాలకు కట్టిన కేబుళ్లు



గాయత్రినగర్‌లో విద్యుత్ స్తంభాలకు ప్రమాదకరంగా వేలాడుతున్న వైర్లు



చేపల వలను తలపిస్తున్న కేబుళ్లు

అధికారులు చర్యలు తీసుకోవాలి



కాలనీలో కేబుల్ వైర్లు ప్రమాదరకంగా మారాయి. ప్రమాదాలు జరిగినప్పుడు అధికారులు సానుభూతి తెలుపుతున్నారే తప్పా, అవి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడం లేదు. అధికారులు కేబుళ్ల విషయంలో కఠినంగా వ్యవహరించి నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలి.

- నాగుల సత్యం, రామారావునగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు

కేబుళ్లను కత్తిరించొద్దు



ఇంటర్నెట్, కేబుల్ టీవీ సేవలందించే వారు ఒకరి కేబుళ్లను మరొకరు కట్ చేసుకుంటున్నారు. కాలనీ నిఘా కోసం లక్షలు వెచ్చించి వేసిన కేబుళ్లను కూడా కత్తిరిస్తున్నారు. ఇది అనైతికం. కేబుల్ ఆపరేటర్‌లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు తమ కేబుళ్లకు కలర్ కోడ్ పాటిస్తే ఇతరుల కేబుల్స్‌ను పొరపాటున కూడా కట్ చేయాల్సిన పరిస్థితి రాదు. ఈ విషయంపై కేబుల్ టీవీ, ఇంటర్‌నెట్ సర్వీస్ వారు ఆలోచించాలి.

-రోణంకి జగన్నాథం, అధ్యక్షుడు, ఎస్వీఎన్ కాలనీ సంక్షేమ సంఘం



సమావేశంలో మాట్లాడుతున్న బెటాలియన్ కమాండెంట్ రామకృష్ణ

ప్రతీ ఒక్కరు నీటిని సంరక్షించుకోవాలి

గచ్చిబౌలి ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు నీటిని సంరక్షించుకోడం అలవర్చుకోవాలని మెటాలియన్ కమాండెంట్ రామకృష్ణ సిబ్బందికి పిలుపునిచ్చారు. బెటాలియన్‌లో వాటర్ ఎయిడ్ అనే స్వచ్ఛంద సంస్థ ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని నీటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. నీటి సంరక్షణ ఇంకుడు గుంతల ఏర్పాటు వంటి చర్యలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటినుంచి ప్రతి ఒక్కరు నీటిని వృథాకానివ్వరాదని సూచించారు. ముఖ్యంగా ఇంకుడు గుంతలు తప్పనిసరిగా తవ్వుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వాటర్ ఎయిడ్ సంస్థ కోఆర్డినేటర్ పి.కృష్ణ, బెటాలియన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఆర్ఓ కార్యాలయాన్ని సందర్శించిన రంగారెడ్డి కలెక్టర్

గచ్చిబౌలి, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి బుధవారం సందర్శించారు. దాదపు గంటసేపు హెచ్‌సీయూ భూములకు సంబంధించిన రికార్డులను పరిశీలించినట్లు తెలిసింది. ఆయనతోపాటు రాజేంద్రనగర్ ఆర్డీఓ వెంకటరెడ్డి కూడా ఉన్నారు. శేరిలింగంపల్లి మండలంలోని కంచ గచ్చిబౌలి భూములు(హెచ్‌సీయూ) విషయంలో జరుగుతున్న ఉద్రిక్తత నేపథ్యంలో హైకోర్టు అధికారులు గురువారం సంఘటన స్థలాన్ని సందర్శించనున్నారు. అందులో భాగంగా కలెక్టర్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

నాలాల్లో పూడికతీత పనులు పూర్తిచేయాలి

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి) : వర్షాకాలం రాక ముందే అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నాలాల్లో పూడిక తీత పనులు పూర్తి చేయించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ మేరకు కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో గురువారం జడ్సీ అపూర్వ్ చౌహాన్, ఎస్ఈ చిన్నారెడ్డి, ఇతర ఈఈలు, డీఈఈలు, ఏఈఈ, ఏఈలతో ఎమ్మెల్యే సమావేశం అయ్యారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా నాలాల విస్తరణ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటూనే అవసరం అయితే ఇండ్లు కోల్పోయే వారికి టీడీఆర్‌లు ఇవ్వడం, పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇచ్చేలా చూడాలన్నారు. చెరువులు, నాలాల చుట్టూ పకడ్బందీగా పనులు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్‌రావు, కార్పొరేటర్లు పగుడాల శిరీష, సబీహా గౌసుద్దీన్, ముద్దం నర్సింహా యాదవ్, పండాల సతీష్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగుడాల బాబురావు పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ

కూకట్‌పల్లి డివిజన్‌లో రేషన్ దుకాణంలో సన్నబియ్యం పంపిణీలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు పాల్గొన్నారు. అర్హులైన లబ్ధిదారులు సన్నబియ్యం తీసుకోవాలని ప్రజలకు సూచించారు.

రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

కాంగ్రెస్‌పార్టీ పాలకులు తీసుకుంటున్న ప్రజావ్యతిరేకవిధానాలను ప్రజలకు వివరించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, హెచ్‌సీయూలో ఉన్న చెట్లు నరకడంతో భావితరాలకు ఎంతో ముప్పువాటిల్లుతుందన్నారు. నాడు బీఆర్ఎస్ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యావరణ రక్షణకు కోట్లాది మొక్కలు నాటించారని, భూగర్భజలాలు కూడా పెరిగాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి ప్రజల్లోకి తీసుకువెళ్లాలనీ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



నాలాల్లో పూడికతీత గురించి అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

వేడుకల్లో భక్తులకు ఇబ్బందులు రానీయొద్దు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 3(ఆంధ్రజ్యోతి): 436 ఏళ్ల చరిత్ర గలిగిన మహిమాన్విత శ్రీ సీతారామాలయంలో ఈనెల 6న నిర్వహించే సీతారామ కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించాలని వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, కార్పొరేటర్‌లు, అధికారులతో కలిసి శ్రీరామనవమి ఏర్పాట్లు, ఈనెల 4 నుంచి 13వరకు జరిగే బ్రహ్మోత్సవాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ట్రాఫిక్ ఇబ్బందులు, శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ముందుగానే సూచిక బోర్డులు ఏర్పాటుచేయాలన్నారు. ఏప్రిల్ 4 నుంచే విద్యుత్ దీపాలంకరణ అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ శ్రీరామనవమి వేడుకలు విజయవంతం చేయలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు, మాధవరం రోజాదేవి, రంగారావు, పగడాల బాబురావు, మాజీచైర్మన్ తులసీరావు, ఆలయ ఈవో ఆంజనేయులు, ఆలయ స్థపతి వల్లి నాయకం, ఆలయ మాజీచైర్మన్ సూర్యారావు దేవాలయ సిబ్బంది, పలువిభాగాల అధికారులు పాల్గొన్నారు.

కొమురయ్య పోరాట పటిమ యువతకు స్ఫూర్తిదాయకం

అల్లాపూర్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): మహనీయుల స్మృత్యార్థం పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించే 'హిందూ వాహిని', కూకట్‌పల్లి బాగ్ ఆధ్వర్యంలో అల్లాపూర్‌లో గురువారం పలు కార్యక్రమాలను నిర్వహించారు. అల్లాపూర్ డివిజన్ గాయత్రీ నగర్ గాంధీ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో మొదటగా పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య 98వ జన్మదినోత్సవాన్ని వారు జరుపుకున్నారు. ఈ సందర్భంగా హిందూ వాహిని కూకట్‌పల్లి బాగ్ ప్రతినిధి సీహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య పోరాట పటిమ నేటితరం యువతకు స్ఫూర్తి దాయకమన్నారు.

ఇదే వేదికన జరిగిన మరో కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 345వ వర్ధంతి సందర్భంగా స్మృత్యాంజలి ఘటించారు. ఈ కార్యక్రమాలకు నార్లపురం శ్రీనివాస్, చారి, వెంకటరామరెడ్డి, గోనెల సుదర్శన్ ముదిరాజ్, నాగరాజు, జితేందర్, నరసింహ, శశి, హిందూ వాహిని కార్యకర్తలు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, పలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

హస్మత్‌పేట అంజయ్యనగర్‌లో..

ఓల్డుబోయినపల్లి, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణసాయుధ పోరాటం రావడానికి భూమి, భుక్తి విముక్తి కోసం పోరాడిన పోరుబాట ఉద్యమంగా మారడానికి దొడ్డి కొమురయ్య పోరాట పటిమనే కారణమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ రావు అన్నారు. దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఓల్డుబోయినపల్లి డివిజన్ హస్మత్‌పేట అంజయ్యనగర్‌లో ఉన్న కొమురయ్య విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో వారు పాల్గొని కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ, ఏడవ నిజాంరాజు మీర్ ఉస్మాన్‌ఖాన్ కాలంలో తెలంగాణ ప్రజలు దుర్భర పరిస్థితిని ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. వారందరికి అండగా నిలిచిన కొమురయ్య ధైర్య సాహసాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మాయాదవ్, నాయకులు నరేందర్ గౌడ్, ఇర్ఫాన్, హరినాథ్, మక్కల నర్సింగ్‌రావు, మక్కల సత్యనారాయణ, కోమటి బాలరాజు, నాగేశ్, పిట్ల రాజూముదిరాజ్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



దొడ్డి కొమురయ్య, ఛత్రపతి శివాజీల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న 'హిందూ వాహిని' ప్రతినిధులు

'ఓటరు జాబితాలో తప్పులుంటే సవరిస్తాం'

గచ్చిబౌలి ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం ఓటరు జాబితా తయారీ కోసం అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఎన్నికల నిర్వహణ, శేరిలింగంపల్లి ఉప కమిషనర్ ప్రశాంతి అన్నారు. గురువారం శేరిలింగంపల్లి సర్కిల్ కార్యలయంలో నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాబితాలో తప్పులున్నాయనే నాయకులు అందుకు సరైన ఆధారాలతో తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ముఖ్యంగా చనిపోయిన వారి జాబితా కూడా అందజేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. మృతుల కుటుంబాల నుంచి లభించిన పత్రాలను తీసుకొని తొలగించే ప్రయత్నం చేస్తామని నాయకులకు హామీనిచ్చారు. ఒకరికి నియోజకవర్గంలో ఒక ఓటును కలిగి ఉండాలని, కొందరికి రెండు మూడు ఓట్లు ఉన్నట్లు వస్తున్న ఫిర్యాదులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఒకటికి కంటే ఎక్కువ ఉంటే తొలగించుకోవాలని సూచించారు.

సారూ.. అప్డేట్ చేయండి..!

ఎల్ఆర్ఎస్ 25శాతం రిబేట్ పేరుతో 2025 మార్చి 31తో గడువు ముగుస్తుందని కూకట్‌పల్లి జోనల్ కార్యాలయం ఎంట్రన్స్‌లో బ్యానర్ ఏర్పాటు చేశారు. ఆ గడువును ఏప్రిల్ 30వ తేదీ వరకు పెంచిన విషయం తెలిసిందే. కానీ పాత బ్యానరే దర్శనం ఇస్తుంది. మా సార్లు కాస్త కొత్త బ్యానర్ ఏర్పాటు చేయిస్తే బాగుంటుందని అక్కడి సిబ్బంది చర్చించుకుంటున్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, (ఆంధ్రజ్యోతి)



పనులు ముందుకు సాగేదెప్పుడు?

● పాపిరెడ్డినగర్ రోడ్లకు నిధులు మంజూరైనా పూర్తికాని పనులు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 3(ఆంధ్రజ్యోతి): పేదల గుండెల్లో తనకంటూ ప్రత్యేకస్థానం ఉన్న పీజేఆర్ తండ్రిగారి పేరుతో ఏర్పడిన పాపిరెడ్డినగర్ శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్‌పల్లి డివిజన్ పరిధిలో ఉంది. కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో ఉన్న ఈ కాలనీలో 1100కు పైగా నివాస గృహాలు ఉన్నాయి. మౌలిక వసతుల విషయంలో ఈకాలనీలో అన్ని వసతులు ఉన్నప్పటికీ ఇటీవలికాలంలో డ్రైనేజీ పనులు పూర్తికావడంతో రోడ్లన్నీ గుంతలమయంగా మారాయి.

దెబ్బతిన్న రోడ్లు

పాపిరెడ్డి కాలనీలో 21 రోడ్లు ఉన్నాయి. అందులో గతంలోనే 1 నుంచి 18 రోడ్ల వరకు నిధులు మంజూరు కావడంతో చాలా వరకు సీసీ రోడ్ల పనులు పూర్తిచేశారు. కాని కొన్ని సీసీ రోడ్లు పూర్తయిఉండగా మరికొన్నిటిలో పనులు పూర్తికాలేదు. అందులో రోడ్డు నంబర్ 3.6, 8 15ల ఉన్న రోడ్లలో ఇప్పటికే జలమండలి అధికారులు నూతనంగా డ్రైనేజీ పైప్‌లైన్‌లు వేశారు. అప్పటికే రోడ్లు మంజూరు ఉన్నప్పటికి నేటికీ పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. దాంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. మరోవైపు రోడ్డు నంబర్ 1, 2లో డ్రైనేజీ కొంత ఎత్తులో ఉండటంతో పనులు అక్కడ ఇంకా ప్రారంభం కాలేదు. రోడ్డు నంబర్ 1,2లో డ్రైనేజీ పైపులు కూడా మార్చడంతో పాటు సీసీ రోడ్డు పనులు కూడా వేయాల్సి ఉంది.

పాపిరెడ్డినగర్‌కు పైన ఉన్న కాలనీల నుంచి వరదనీరు ఎక్కువగా వస్తుండటంతో సుమారు కోటి డెబ్బైఐదు లక్షల రూపాయలతో వరదనీరు మళ్లింపునకు ప్రధాన రోడ్డులోనే అతిపెద్ద బాక్స్‌నాలా నిర్మించారు. దాంతో వరదనీరు సమస్యకు చెక్ పెట్టారు. అనంతరం కాలనీలో ఉన్న రోడ్ల డ్రైనేజీ పైప్‌లు మార్చి సీసీ రోడ్డు పనులు కూడా పూర్తిచేశారు.

త్వరలోనే పనులు ప్రారంభం

పాపిరెడ్డినగర్ కాలనీలో సుమారు 8 కోట్లతో రోడ్లు, వరదనీరు మళ్లింపు బాక్స్ నాలాతో పాటు యూజీడీ పనులు పూర్తిచేశాం. మరో నాలుగు రోడ్లలో కూడా డ్రైనేజీ పనులు పూర్తిచేశాం. సీసీ రోడ్లకు నిధులు కూడా మంజూరైఉన్నాయి. టెండర్ ప్రక్రియ పూర్తి కాగానే పనులు ప్రారంభమౌతాయి.

- చంద్రారెడ్డి, పాపిరెడ్డికాలనీ అధ్యక్షుడు

వీలైనంత త్వరగా పూర్తిచేస్తాం

పాపిరెడ్డినగర్ రోడ్డు పనులకు సంబంధించిన నిధులు ఇప్పటికే మంజూరయ్యాయి. గతంలోనే చాల వరకు పూర్తిచేశాం. మిగిలిన రోడ్ల పనులు టెండర్ ప్రక్రియ పూర్తికాగానే పనులు ప్రారంభిస్తాం. వీలైనంత త్వరగా రోడ్డుపనులు పూర్తి చేస్తాం.

- ప్రసన్న, ఏఈ, కూకట్‌పల్లి




పాపిరెడ్డినగర్ కాలనీలో దెబ్బతిన్న రోడ్లు

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో. రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 13, వంకాయ 18, బెండకాయ 35, పచ్చి మిర్చి 40, బజ్జి మిర్చి 35, కాకరకాయ 38, బీరకాయ 35, క్యాబేజీ 10, బీన్స్ 65, క్యారెట్ 18, గోబి పువ్వు 18, దొండకాయ 28, చిక్కుడు కాయ 50, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 15, క్యాప్సికం 40, ఆలుగడ్డ 24, కీర 15, దోసకాయ 18, సొరకాయ 15, పొట్లకాయ 18, కంద 75, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 24, మామిడికాయ 15-20, అరటికాయ 8-10, చామగడ్డ 40, ముల్లంగి 4-5, చిలగడ దుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 60-70, మునగ కాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 95, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 25, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.


సూరారం సాయిబాబానగర్ చౌరస్తాలో భారీవర్షం


జీడిమెట్ల మీనాక్షి కాలనీలో నిలిచిపోయిన వర్షపు నీరు, మురుగు నీరు

దంచికొట్టిన వర్షం

రహదారుల్లో నిలిచిన నీరు, మురుగు ● వాహనదారులు, పాదచారుల ఇబ్బందులు


రహదారిపై దిగపడిపోయిన ట్రాలీ ఆటో


రాఘవేంద్రకాలనీలో రహదారిపై పారుతున్న వర్షపు నీరు

దుండిగల్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): ప్రతీ రోజు మండే ఎండలతో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజానీకానికి గురువారం మధ్యాహ్నం 12 గంటల నుంచి వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. చల్లబడిన వాతావరణంతో ఊపిరి పీల్చుకునే లోపే 3 గంటల సమయంలో భారీవర్షం మొదలైంది. వర్షం కారణంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్‌లోని కొంపల్లి, దుండిగల్, కుత్బుల్లాపూర్ సర్కిల్ గాజులరామారం ప్రాంతాల్లో రహదారులన్నీ జలమయమయ్యాయి. వీటికి తోడు డ్రైనేజీ నీరు కూడా రోడ్లపై పారింది. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సూరారం ప్రాంతంలోని సాయిబాబానగర్ చౌరస్తాలో బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు వర్షపు నీటికి తడిసి ఇబ్బందులు పడ్డారు. సంవత్సరం గడిచినా ఈ చౌరస్తాలో బస్సు షెల్టర్లు ఏర్పాటు చేయలేదు. సూరారం మల్లారెడ్డి ఆస్పత్రి ముందు గతంలో మాదిరిగానే వర్షపు నీరు చేరింది. అదే విధంగా జీడిమెట్ల బస్సు డిపో వద్ద రోడ్లపై చేరిన వర్షపు నీటితో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వాతావరణం చల్లబడింది. ఎండకు, ఉక్కపోతకు ఇబ్బంది పడి ఊపిరి పీల్చుకునే లోపు భారీవర్షం మొదలైంది.

ఇక్కడ దళారులదే ఇష్టారాజ్యం

● రైతుబజార్‌లో రోడ్డుపై రైతులు - మార్కెట్‌లో దళారులు


మార్కెట్ సబ్‌యార్డుకి వెళ్ళే దారి


మార్కెట్ యార్డులో క్రయ విక్రయదారులు

షాపూర్‌నగర్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్‌లోని రైతుబజార్‌లో రైతులు రోడ్డు మీద, దళారులు లోపల తిష్టవేయడంతో దూరప్రాంతాల నుంచి వచ్చే రైతులు కూరగాయలు విక్రయించుకోని దుస్థితి నెలకొంది. ఈ రైతుబజార్‌ను గత ప్రభుత్వ హయాంలో మేడ్చల్ మార్కెట్ యార్డు పరిధిలోకి కలిపారు. అప్పటి నుంచి షాపూర్‌నగర్ రైతుబజార్‌ను మార్కెట్ సబ్‌యార్డుగా పిలుస్తున్నారు. అయితే సబ్‌యార్డులో సరైన వసతులు లేక రైతులు తాము పండించిన పంటలను మార్కెట్‌లో విక్రయించుకోలేక తప్పని పరిస్థితుల్లో సబ్‌యార్డు ముందు ఉన్న రహదారి పక్కనే అమ్మకాలు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దళారులదే రాజ్యం అన్నట్లు సబ్ మార్కెట్ యార్డు మారిపోయింది. దీనికి ఇన్‌చార్జి ఉన్నా అయన ఎపుడు వస్తాడో.. వెళ్తాడో కూడా తెలియని పరిస్థితి.

అన్నీ ఒకేచోట

ఈ ఆవరణంలోనే మార్కెట్‌యార్డుతో పాటు చేపల మార్కెట్, ప్రభుత్వ మీసేవా కేంద్రాలు ఉండడంతో ప్రతిరోజు వందలాది మంది ప్రజలు వివిధ పనుల నిమిత్తం ఇక్కడికి వస్తుంటారు. ఉదయం కూరగాయల విక్రయాలు, 10గంటల నుంచి మీసేవా కేంద్రానికి వివిధ పనులతో ప్రజలు, చేపల మార్కెట్‌కి అన్నివేళలా జనం వస్తూ ఉండడంతో మార్కెట్‌యార్డు నిత్యం జనంతో రద్దీగా ఉంటుంది.

మీసేవా ముందు అక్రమంగా డంపింగ్

షాపూర్‌నగర్ రైతుబజార్ ప్రాంగణంలో ఉన్న మీసేవా కేంద్రం ముందే వ్యాపారులు, దళారులు వారాలపాటు ఉల్లి బస్తాలు వేయడంతో మీసేవా కేంద్రానికి వచ్చేవారికి ఇబ్బందిగా మారింది. మీసేవా అధికారులు బస్తాలను తీసివేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని లబ్దిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి బస్తాలను తొలగించేలా చూడాలని కోరుతున్నారు.

బస్తాలను తక్షణమే తీసివేయాలి



మార్కెట్ యార్డు ప్రాంగణంలో మీసేవా కేంద్రం ఉండడంతో కేంద్రం ముందు సుమారుగా నెలరోజుల నుంచి ఉల్లి బస్తాలు అడ్డంగా వేయడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా స్పందించడం లేదు. యార్డులో ఎస్టేట్ ఆఫీసర్ కనిపించరు. ఫోన్‌చేస్తే స్పందించరు. ఉల్లి గోతాలను తక్షణమే తొలగించాలి.

- జెన్నిఫర్, మీసేవా మేనేజర్


ఎక్స్‌కవేటర్‌తో నిర్మాణాలను కూల్చి వేస్తున్న అధికారులు

రోడ్డుపై ఆక్రమణల తొలగింపు

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 3(ఆంధ్రజ్యోతి): రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన దుకాణ సముదాయాలను పురపాలక సంఘం, హైడ్రా, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ అధికారులు కూల్చివేశారు. కొంపల్లి పురపాలక సంఘం పరిధిలోని సినీ ప్లానెట్ నుంచి సిద్ధి కన్వెన్షన్ వరకు ఉన్న 60 ఫీట్ల రోడ్డుకు ఇరువైపులా ఆక్రమించిన నిర్మాణాలను ఎక్స్‌కవేటర్ సహాయంతో గురువారం అధికారులు కూల్చివేశారు. రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన యజమానులకు రెండుసార్లు పురపాలక సంఘం అధికారులు నోటీసులను అందజేశారు. నోటీసులను అందజేసినా యజమానులు పట్టించుకోలేదు. దీంతో పోలీసుల సహాయంతో రోడ్డును ఆక్రమించిన దాదాపు 20 దుకాణ సముదాయాలను నేలమట్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా రోడ్డు ఆక్రమణలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ కృష్ణారెడ్డి హెచ్చరించారు. కూల్చివేసిన ప్రాంతాల్లో ఎలాంటి నిర్మాణాలు చేయకూడదన్నారు. 60 ఫీట్ల రహదారిలో ఎలాంటి వ్యాపారాలు చేయవద్దని తెలిపారు. ప్రయాణికులను దృష్టిలో పెట్టుకొని దుకాణ సముదాయాల్లోనే వ్యాపారాలు నిర్వహించుకోవాలని వ్యాపారులకు సూచించారు.

తాగునీరు రోడ్డు పాలు

● పట్టించుకోని అధికారులు


శ్రీనివాస్‌నగర్‌కు వెళ్లే దారిలో వాల్వ్ నుంచి లీకేజీ అవుతున్న నీరు

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 3(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని పలు కాలనీల్లో తాగునీరు సరఫరా అవక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, లీకేజీలను అరికట్టడంలో అధికారులు పట్టించుకోవడం లేదని ఆ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చింతల్ రహదారి నుంచి శ్రీనివాసనగర్‌కు వెళ్లే దారిలో మంజీర మ్యాన్‌హోల్ నుంచి, అలాగే సుచిత్రా హైవే నుంచి పైప్‌లైన్ రోడ్డులో వెళ్లే రహదారిలో లీకేజీ వల్ల మంజీర నీరు రహదారి పక్కనే నిలుస్తుంది. రోజు విడిచి రోజు సరఫరా అయ్యే తాగునీరు రాకపోవడంతో ఎమ్ఎన్‌రెడ్డినగర్, రాఘవేంద్ర కాలనీ, బ్యాంక్ కాలనీ, వెన్నెలగడ్డ తదితర ప్రాంతాల్లో తాగునీటి కోసం ప్రజల తిప్పలు తప్పడం లేదు. నీటి ట్యాంకర్లను బుక్ చేసుకున్న ఆరేడు రోజుల సమయం పడుతోంది. దీంతో ప్రైవేట్ ట్యాంకర్లను ఆశ్రయిస్తే రూ.15 వందల నుంచి రూ. 2 వేల వరకు తీసుకుంటున్నారు. అధికారులు తాగునీరు లీకేజీలు అవుతున్న ప్రాంతాలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ మరమ్మతులు చేపడితే కాలనీల్లోనీటి ఎద్దడి తగ్గుతుందని పలువురు పేర్కొంటున్నారు.

తప్పిన పెను ప్రమాదం



గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి నిజాంపేట్ బండారి లేఅవుట్‌లో తృటిలో ప్రమాదం తప్పింది. రోడ్డు నంబర్ 10లో మధ్యాహ్నం కురిసిన వర్షానికి విద్యుత్ తీగలు తెగి కిందపడ్డాయి. దీనిని గమనించిన స్థానిక బీజేపీ నాయకులు విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారం అందించారు. అప్రమత్తమైన అధికారులు మరమ్మత్తులు చేపట్టడంతో ప్రమాదం తప్పింది.

- నిజాంపేట్(ఆంధ్రజ్యోతి)

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



సదస్సులలో మాట్లాడుతున్న డీసీపీ సురేష్‌కుమార్


సదస్సుకు హాజరైన పారిశ్రామికవేత్తలు

జీడిమెట్ల, ఏప్రిల్ 3(ఆంధ్రజ్యోతి): అగ్ని ప్రమాదాల నివారణకు పారిశ్రామికవేత్తలు తగు జాగ్రత్తలు పాటించాలని బాలానగర్ డీసీపీ కె.సురేష్‌కుమార్ ఐపీఎస్ అన్నారు. గురువారం జీడిమెట్ల పారిశ్రామికవాడలోని ఇండస్ట్రియల్ అసోసియేషన్ హాల్‌లో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ మాట్లాడుతూ ఇండస్ట్రీలు నిర్వహించేవారు సంబంధిత శాఖల నుంచి లైసెన్స్, ఎన్‌ఓసీ, అగ్నిమాపక పరికరాలు, నీటి వసతి, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు స్పందించి చర్యలు తీసుకున్నప్పుడే ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవచ్చునన్నారు. అక్రమంగా నిర్వహిస్తున్న కెమికల్ గోదాంలు, పరిశ్రమలపై చర్యలు తీసుకుంటామని పలువురు అధికారులు హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పరిశ్రమల నిర్వాహకులు తప్పనిసరిగా లైసెన్స్ పొందాలని సూచించారు.

అసలే వేసవికాలం ప్రతి కంపెనీ యజమాని తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్, బాలానగర్ ఏసీపీ జి.హనుమంతురావు, టీజీఐఐసి జోనల్ మేనేజర్ అనురాధ, ఏడీఎఫ్ఓ శ్రీనివాస్, ఐలా ఛైర్మన్ పిడిఎస్ఎన్ రాజు, మాజీ ఛైర్మెన్ ప్రవీణ్‌రెడ్డి, వాటర్ వర్క్స్, విద్యుత్, హైడ్రా ప్రతినిధులు సదస్సులో పాల్గొన్నారు.

కొమురయ్య పోరాట పటిమ యువతకు స్ఫూర్తిదాయకం


దొడ్డి కొమురయ్య, ఛత్రపతి శివాజీల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న 'హిందూ వాహిని' ప్రతినిధులు

అల్లాపూర్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): మహనీయుల స్మృత్యార్థం పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించే 'హిందూ వాహిని', కూకట్‌పల్లి బాగ్ ఆధ్వర్యంలో అల్లాపూర్‌లో గురువారం పలు కార్యక్రమాలను నిర్వహించారు. అల్లాపూర్ డివిజన్ గాయత్రీ నగర్ గాంధీ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో మొదటగా పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య 98వ జన్మదినోత్సవాన్ని వారు జరుపుకున్నారు. ఈ సందర్భంగా హిందూ వాహిని కూకట్‌పల్లి బాగ్ ప్రతినిధి సీహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య పోరాట పటిమ నేటితరం యువతకు స్ఫూర్తి దాయకమన్నారు. ఇదే వేదికన జరిగిన మరో కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 345వ వర్ధంతి సందర్భంగా స్మృత్యాంజలి ఘటించారు. ఈ కార్యక్రమాలకు నార్లపురం శ్రీనివాస్, చారి, వెంకటరామరెడ్డి, గోనెల సుదర్శన్ ముదిరాజ్, నాగరాజు, జితేందర్, నరసింహ, శశి, హిందూ వాహిని కార్యకర్తలు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, పలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

హస్మత్‌పేట అంజయ్యనగర్‌లో..

ఓల్డుబోయినపల్లి, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణసాయుధ పోరాటం రావడానికి భూమి, భుక్తి విముక్తి కోసం పోరాడిన పోరుబాట ఉద్యమంగా మారడానికి దొడ్డి కొమురయ్య పోరాట పటిమనే కారణమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌రావు అన్నారు. దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఓల్డుబోయినపల్లి డివిజన్ హస్మత్‌పేట అంజయ్యనగర్‌లో ఉన్న కొమురయ్య విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో వారు పాల్గొని కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ, ఏడవ నిజాంరాజు మీర్ ఉస్మాన్‌ఖాన్ కాలంలో తెలంగాణ ప్రజలు దుర్భర పరిస్థితిని ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. వారందరికి అండగా నిలిచిన కొమురయ్య ధైర్య సాహసాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మాయాదవ్, నాయకులు నరేందర్‌గౌడ్, ఇర్ఫాన్, హరినాథ్, మక్కల నర్సింగ్‌రావు, మక్కల సత్యనారాయణ, కోమటి బాలరాజు, నాగేశ్, పిట్ల రాజూముదిరాజ్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో తప్పులుంటే సవరిస్తాం

గచ్చిబౌలి ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం ఓటరు జాబితా తయారీ కోసం అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఎన్నికల నిర్వహణ, శేరిలింగంపల్లి ఉప కమిషనర్ ప్రశాంతి అన్నారు. గురువారం శేరిలింగంపల్లి సర్కిల్ కార్యలయంలో నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాబితాలో తప్పులున్నాయనే నాయకులు అందుకు సరైన ఆధారాలతో తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ముఖ్యంగా చనిపోయిన వారి జాబితా కూడా అందజేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. మృతుల కుటుంబాల నుంచి లభించిన పత్రాలను తీసుకొని తొలగించే ప్రయత్నం చేస్తామని నాయకులకు హామీనిచ్చారు. ఒకరికి నియోజకవర్గంలో ఒక ఓటును కలిగి ఉండాలని, కొందరికి రెండు మూడు ఓట్లు ఉన్నట్లు వస్తున్న ఫిర్యాదులపై చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఒకటికి కంటే ఎక్కువ ఉంటే తొలగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా 19 సంవత్సరాలు నిండిన ప్రతీ యువకుడు, యువతి ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని కొత్త వారు ఉంటే వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం, సీపీఐ, సీపీఎం, ఎంసీపీఎం, తెలుగుదేశం తదితర పార్టీల నాయకులు, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.



కమిషనర్ అండ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి డా. శ్రీదేవి చేతుల మీదుగా అభినందన పత్రాన్ని అందుకుంటున్న కొంపల్లి మున్సిపల్ కమిషనర్ ఎన్.కృష్ణారెడ్డి

సకాలంలో పన్నులు చెల్లించాలి

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 3(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి హెచ్ఆర్డీ భవన్‌లో శానిటేషన్, ఇంటిపన్ను వసూళ్లు, ఎల్ఆర్ఎస్ వివిధ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో ఇంటిపన్ను వసూళ్లు చేసినందుకు గాను కమిషనర్ అండ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి డాక్టర్ శ్రీదేవి చేతులమీదుగా అభినందన పత్రాన్ని కొంపెల్లి మున్సిపల్ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్నులు, ఎల్ఆర్ఎస్ ప్రజలు సకాలంలో చెల్లించాలని తెలిపారు. ఇంటి పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.


నిజాంపేట్‌లో ర్యాలీలో భాగంగా ఓ ఇంటి దగ్గర ప్రచారం నిర్వహిస్తున్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు

నిజాంపేట్‌లో కాంగ్రెస్ పాదయాత్ర

నిజాంపేట్, ఏప్రిల్ 3(ఆంధ్రజ్యోతి): జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా జైబాపు జైభీమ్ జైసంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిజాంపేట్ కార్పొరేషన్‌లోని 10, 11, 12 డివిజన్‌ల్లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి గురువారం పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్రలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ చేసిన సేవలు, అభివృద్ధి తెలియచేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ పిలుపు మేరకు ఆదేశాలను అమలు చేయాలని శ్రీనివాస్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ఈ ర్యాలీ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి, చిట్ల దివాకర్, ఏనుగుల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వడ్ల నగేష్‌చారి, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్ననాయకులు

బీజేపీ కార్యకర్తల సమావేశం

దుండిగల్, ఏప్రిల్3(ఆంధ్రజ్యోతి): గండిమైసమ్మ చౌరస్తాలోని బీజేపీ కార్యాలయంలో దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన కార్యకర్తల సమావేశం గురువారం నాడు జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి డి.విగ్నేశ్వరచారి, రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షుడు దాసరి శ్యాంరావ్‌లు హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ నెల 6న పార్టీ ఆవిర్భావ దినోత్సవం, సీతారాముల కల్యాణంలో కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. అంబేడ్కర్ జయంతి, అటల్ బీహారి వాజ్‌పేయ్ జయంతి వేడులను కూడా ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.మల్లేష్ యాదవ్, డి.ప్రభాకర్ రెడ్డి, భానుగౌడ్, ఎన్.రోజా, ఎం.వెంకటేష్ నాయక్, శ్రీధర్‌గౌడ్, రాజ్‌కుమార్, చిన్నాముదిరాజ్, అఖిల్ పాల్గొన్నారు.

బతుకమ్మబండలో వరుస చోరీలు

● భయాందోళనలో ప్రజలు
● పట్టించుకోని పోలీసులు


బతుకమ్మబండలో దొంగలు పడిన ఇల్లు

గాజులరామారం, ఏప్రిల్ 3(ఆంధ్రజ్యోతి): అర్ధరాత్రిళ్లు దొంగలు హల్‌చల్ చేస్తున్నారు. తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసి ఉదయం రెక్కి నిర్వహించి రాత్రి సమయంలో చోరీలకు పాల్పడుతూ బస్తీవాసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. గాజులరామారం డివిజన్‌లోని బతుకమ్మబండలో వరుస దొంగతనాలతో కాలనీ వాసులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే ఎనిమిది ఇళ్లలో దొంగలు విలువైన వస్తువులు, బంగారం, వెండి, నగదు, ఇంట్లో సామగ్రిని దోచుకెళ్తున్నారు. మరోచోట రెండురోజుల క్రితం రెండు ఇళ్లలో దొంగలు చేతివాటం ప్రదర్శించి తులంన్నర బంగారం రూ.20వేల నగదు, మరో ఇంట్లో లక్ష రూపాయల నగదును, రెండు తులాల బంగారం దోచుకెళ్ళారు. గత నెలలో ఆరు ఇళ్లలో దొంగలు బీభత్సం సృష్టించారు. దీంతో స్థానికులు ఇంటికి తాళం వేసి వెళ్లాలంటేనే జంకుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని బస్తీ వాసులు తెలిపారు. ఫిర్యాదు చేసినపుడు ఉచిత సలహాగా ఇంటికి తాళం వేసుకొని వెళ్లేముందు పోలీసులకు సమాచారం ఇవ్వాలని, లేదా ఎవరినైనా ఇంటిలో ఉంచి వెళ్ళాలని చెపుతున్నారే తప్ప ఇప్పటివరకు దొంగలను పట్టుకొన్న దాఖలాలు లేవని ఆవేద వ్యక్తం చేస్తున్నారు.

భయాందోళనకు గురవుతున్నాం



ఇంట్లో దొంగ లు పడ్డారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. బతుకమ్మబండలో వరుస దొంగతనాలు జరుగుతుండడంతో కాలనీ వాసులంతా భయాందోళనకు గురవుతున్నాం.

- పుష్ప, బతుకమ్మ బండ

కాపలా ఉండాల్సి వస్తోంది

ఇంటికి తాళం వేసి వెళ్ళాలంటేనే భయం వేస్తుంది. ఎప్పుడు దొంగలు పడతారోనని కాపలా ఉండాల్సి వస్తోంది. రాత్రి వేళల్లో దొంగలు ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు, డబ్బును దోచుకెళుతున్నారు. పోలీసులు చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

- మారుతి, బతుకమ్మబండ

నిఘా ఉంచుతాం



బతుకమ్మబండలో జరుగుతున్న వరుస దొంగతనాలపై విచారణ చేస్తున్నాం. చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నాం. ప్రజలు బయటకు ఊళ్లకు వెళ్ళేటపుడు ఇంటిలో విలువైన వస్తువులు ఉంచవద్దు. ఊరు వెళ్ళేటప్పుడు పోలీస్‌స్టేషన్‌లో తెలియజేస్తే ఆ ఇంటిపై నిఘా ఉంచుతాం.

- భరత్‌కుమార్, సీఐ, సూరారం పోలీస్‌స్టేషన్

ఆర్థిక ఇబ్బందులతో గృహిణి ఆత్మహత్య


భవానీ (ఫైల్)

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 3(ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులు, ఇంటిలో గొడవ జరగడంతో మన స్తాపానికి గురైన గృహిణి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమ గోదావరికి చెందిన అనిశెట్టి ధనుంజయులు, భవానీ(30) దంపతులు. ఉపాధి నిమిత్తం వలస వచ్చి కుత్బుల్లాపూర్ ఎంఎన్‌రెడ్డినగర్‌లో నివాసం ఉంటూ కూరగాయల వ్యాపారం నిర్వహించుకుంటున్నారు. వీరికి అక్షిత(3), షన్ముఖ్ తేజా ఇద్దరు పిల్లలున్నారు. అక్షితకు కిడ్నీ సమస్య రావడంతో రెండుసార్లు ఆపరేషన్ చేయించారు. ఆర్థిక ఇబ్బందులు, భార్యా భర్తల మధ్య గొడవలతో మనస్తాపంతో జీవితంపై విరక్తి చెందిన భర్త గురువారం కూరగాయల మార్కెట్‌కు వెళ్లాడు. అత్త వెంకటలక్ష్మి బయట నీళ్ల పడుతుండగా భవాని బెడ్‌రూమ్‌లోని ఫ్యాన్‌కు చున్నీతో ఉరి వేసుకొంది. బయటనుంచి వచ్చిన ఆమె అత్త బెడ్‌రూమ్ తలుపులు కొట్టినా తీయకపోవడంతో చుట్టుపక్కల వారిని పిలిచి తలుపులు పగలు కొట్టి లోపల చూసేసరికి భవానీ మృతి చెంది కనిపించింది. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అస్తవ్యస్తంగా ఇంటింటి చెత్త సేకరణ

ఎంఐజీ కాలనీలో కానరాని స్వచ్ఛ్ ఆటోలు

- ఇళ్లల్లో పేరుకుపోతున్న చెత్తకుప్పలు, రోడ్ల పక్కనే వేస్తున్న కాలనీవాసులు
- ముక్కుమూసుకొని పోవాల్సిన దుస్థితి

ఖేల్‌కాలనీ, ఏప్రిల్ 3(ఆంధ్రజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్‌లోని ఇళ్లల్లో చెత్త సేకరణకు జీహెచ్ఎంసీ స్వచ్ఛ్ ఆటోలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. చెత్త సేకరణ కోసం నియోజకవర్గంలో అన్ని కాలనీలు, బస్తీల్లో ఆటోలు తిరగుతున్నాయి. డ్రైవర్ కమ్ ఓనర్ పథకం కింద వాహనాలను కొనుగోలు చేసిన జీహెచ్ఎంసీ చెత్త సేకరణకు ముందుకొచ్చి వారికి ఆటోలను అప్పగించింది. అయితే శివారు కాలనీలు, ప్రాంతాల్లో చెత్త సేకరణ నామమాత్రంగా జరుగుతోందని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల పర్యవేక్షణలోపం.. సిబ్బంది నిర్లక్ష్యం వెరసి కాలనీలల్లో వారానికోసారి మాత్రమే చెత్త సేకరణ జరుగుతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో గల అతిపెద్ద కాలనీల్లో ఒకటిగా గుర్తింపు పొందిన బీహెచ్‌ఈఎల్ ఎంఐజీకాలనీలో ఇంటింటి చెత్తసేకరణ అస్తవ్యస్తంగా మారింది. కాలనీలో దాదాపు 4000 ఇళ్లు ఉన్నాయి. అందుకు తగ్గట్టుగా స్వచ్ఛ్ ఆటోలను ఏర్పాటు చేశారు. చెత్తను సేకరించేందుకు వారు ఏరియాను బట్టి రూ 100 నుండి 300 వరకు ఇష్టాను సారంగా ప్రతీ నెల వసూలు చేస్తున్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌కి వంద ఫస్ట్ ఫ్లోర్‌కి 200, రెండవ ఫ్లోర్ ఆపై ఉన్న భవనాలకు ప్రతీనెల వసూలు చేస్తున్నారు. వారానికి ఒకసారి వచ్చినప్పటికీ అడిగినంత ఇవ్వకపోతే చెత్తను తీసుకెళ్లమని మొండికేస్తున్నారు. అయితే రోజు విడిచి రోజు రావాల్సిన ఆటోలు నాలుగైదు రోజులకోసారి వస్తుండడంతో ఇళ్లల్లో చెత్తకుప్పలు పేరుకుపోతున్నాయి. ఆటోలు వచ్చినప్పటికీ పూర్తిగా చెత్తను తీసుకెళ్లకుండా, మళ్లీ ట్రిప్‌లో తీసుకెళతామని చెపుతూ సగం చెత్తను మాత్రమే తీసుకువెళతున్నారు. దీంతో గత్యంతరం లేక పలువురు ఇళ్లలోని చెత్తను ప్రధాన రహదారులు, అప్రోచ్ రోడ్ల పక్కన పడేస్తున్నారు. జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు కాలనీలో కనీసం నెలకొకసారైనా పర్యటిస్తే కాలనీలో సమస్యలు పరిష్కారమవుతాయని కాలనీవాసులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కాలనీకి సొసైటీ ఉన్నప్పటికీ డైరెక్టర్లు కాలనీసమస్యలపై కనీసం స్పందించడం లేదని కాలనీవాసులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.



ఇంటింటా చెత్తను సేకరించే స్వచ్ఛ్ ఆటోలు



కాలనీలో చెత్త సేకరణ అధ్వానంగా మారింది



ఎంఐజీకాలనీలో ఇంటింటి చెత్త సేకరణ అద్వారంగా మారింది. రోజువిడిచి రోజు రావాల్సిన ఆటోలు నాలుగు రోజుల కోసారి వస్తున్నాయి. ఒక్కోసారి వారం వరకు రావడం లేదు. దీంతో చెత్త ఎక్కడ వేయాలో అర్థం కావడం లేదు. సక్రమంగా రావడంలేదు ఎందుకని ప్రశ్నిస్తే ఆటో డ్రైవర్లు వాదనకు దిగుతున్నారు.స్వచ్ ఆటోల నిర్వహణపై అధికారులకు సరైన నిబద్దత లేదు.చాలా మంది ఇళ్లలోని చెత్తను రోడ్ల పక్కన పడేస్తున్నారు. దీంతో ఎంఐజీకాలనీ దుర్గంధ భరితంగా మారింది. అధికారులు చర్యలు చేపట్టి కాలనీలో నిత్యం చెత్త చేకరణ సక్రమంగా జరిగేలా చేడాలి. కాలనీకి మరిన్ని ఆటోలను కేటాయించారు.

-నాగసురేష్, టీడీపీ నాయకులు, ఎంఐజీకాలనీ

చెత్త సేకరణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి



ఎంఐజీకాలనీలో ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా జరగడం లేదు. పలు వీధుల్లోకి కనీసం వారానికోసారి కూడా రావడం లేదు.అధికారులు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదు. స్వచ్ ఆటోల నిర్వహణపై అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్లే నేడు ఎంఐజీకాలనీలో చెత్త సేకరణ అధ్వానంగా మారింది. రోడ్ల పక్కన ఎక్కడ చూసిన చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదు. కాలనీలో ప్రధాన సమస్యగా మారింది. ఇష్టాను సారంగా డబ్బులు వసులు చేస్తున్నారు. సమయ పాలన లేదు. సక్రమంగా రావడం లేదని ప్రశ్నిస్తే వాదనకు దిగుతున్నారు. కాలనీలో చెత్త సేకరణ ప్రధాన సమస్యగా మారింది.

-గోర్తి శ్రీనివాస్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధి




మియాపూర్‌లో రహదారులపై చేరిన వర్షపునీరు

జోరు వాన

- వాహనదారుల ఇక్కట్లు

మియాపూర్, చందానగర్, ఏప్రిల్3 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో గురువారం రాత్రి భారీ వర్షం పడింది. దీంతో రహదారులపై వర్షపునీరు చేరింది. మియాపూర్, మదీనగూడ, గచ్చిబౌలి, కొండాపూర్, మదీనగూడ ప్రాంతాల్లో రహదారులపై వర్షపునీరు చేరడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రధాన రహదారులు వాహనాలు బారులు తీరాయి. వర్షం, చల్లటి గాలులు వీయడంతో ప్రయాణికులు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, హరీష్‌రావుతో బీఆర్ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డి

పటాన్‌చెరు బీఆర్ఎస్ కో ఆర్డినేటర్‌గా ఆదర్శ్‌రెడ్డి

ఖేల్‌కాలనీ, ఏప్రిల్ 3(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి సోదరుడు రాజశేఖర్‌రెడ్డి కుమారుడు వి.ఆదర్శ్‌రెడ్డి పటాన్‌చెరు బీఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆయన నియామకాన్ని ప్రకటించారు. ఈ నెల 27న వరంగల్‌లో జరుగనున్న బీఆర్ఎస్ రాష్ట్రస్థాయి బహిరంగ సభ నిర్వహణపై ఎర్రవల్లిలో రాష్ట్ర ముఖ్యనేతలతో జరిగిన సమావేశం అనంతరం పటాన్‌చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా ఆదర్శ్‌రెడ్డి వ్యవహరించాలని సూచిస్తూ అధికారికంగా ప్రకటించారు.



34సంవత్సరాల క్రితం చదువుకున్న తరగతి గదిలో పూర్వవిద్యార్థులు

జిల్లాపరిషత్ పాఠశాల పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఖేల్‌కాలనీ, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): మూడున్నర దశాబ్దాల క్రితం చదువుకున్న పాఠశాల.. చిన్ననాటి మిత్రులతో కలిసి ఆనందంగా గడిపారు. పాఠశాలలో చేసిన అల్లరి పనులను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. రామచంద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన 1991-92 బ్యాచ్ విద్యార్థులు బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో గల శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయంలో కలుసుకుని పాతజ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. పూర్వవిద్యార్థి నాయకుడు, భారతీనగర్ డివిజన్ బీజేపీ అగ్రనేత కంజర్ల కృష్ణమూర్తి మిత్రులందరినీ ఒకచోటుకు చేర్చి వేడుకను నిర్వహించారు. సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు చంద్రశేఖర్‌రెడ్డి, రాజేందర్, సుభాష్, శ్యామ్, మనోహర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, సతీష్, రాజు, శ్రీనివాస్, రాకేష్, దేవా, యాదగిరి, జి.శ్రీనివాస్, వెంకట్రావు, దాసు, కుమార్, బాలచారి, ఆగమయ్య, యాదిరెడ్డి పాల్గొన్నారు.

ఎంఆర్ఓ కార్యాలయాన్ని సందర్శించిన రంగారెడ్డి కలెక్టర్

గచ్చిబౌలి, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి బుధవారం సందర్శించారు. దాదపు గంటసేపు హెచ్‌సీయూ భూములకు సంబంధించిన రికార్డులను పరిశీలించినట్లు తెలిసింది. ఆయనతోపాటు రాజేంద్రనగర్ ఆర్డీఓ వెంకటరెడ్డి కూడా ఉన్నారు. శేరిలింగంపల్లి మండలంలోని కంచ గచ్చిబౌలి భూములు(హెచ్‌సీయూ) విషయంలో జరుగుతున్న ఉద్రిక్తత నేపధ్యంలో హైకోర్టు అధికారులు గురువారం సంఘటన స్థలాన్ని సందర్శించనున్నారు. అందులో భాగంగా కలెక్టర్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

వివాదాస్పదమైన యూనివర్సిటీ భూములకు సంబంధించిన పాత రికార్డులను పరిశీలించినట్లు తెలుస్తోంది. దాదాపు గంటపాటు కార్యాలయంలో ఉన్నారని తెలిసింది. అనంతరం హైకోర్టు అధికారులు యూనివర్సిటీకి వచ్చినట్లు తెలుసుకొని తిరిగి వెళ్లిపోయారు. వారితోపాటు శేరిలింగంపల్లి తహసీల్దార్ వెంకారెడ్డి కూడా ఉన్నారు.

కన్నుల పండువగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం

ఖేల్‌కాలనీ, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): చైత్రశుద్ధ షష్ఠి పర్వదినం సందర్భంగా గురువారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి విశేష పూజలు జరిగాయి. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో గల శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థాన అంతరాలయంలో ఉన్న శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయంలో గురువారం నిత్య పూజలతో పాటు విశేష అభిషేకాలు జరిగాయి. ఉదయం స్వామివారి మూలవిగ్రహానికి విశేష ఫల పంచామృతాభిషేకం, విశేష అర్చన, పుష్పార్చన జరిగాయి. సాయంత్రం సుగంధ పుష్పాలతో సుందరంగా అలంకరించిన మండపంలో ప్రతిష్ఠించిన వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.



శ్రీరామ నవమికి సీతమ్మతల్లిని పెళ్లికుమార్తెను చేస్తున్న మహిళా భక్తులు

శ్రీరామ నవమి వేడుకలు ప్రారంభం

చందానగర్, ఏప్రిల్3 (ఆంధ్రజ్యోతి): శ్రీరామ నవమి వేడుకలు నవమికి ముందే ప్రారంభం అయ్యాయి. చందానగర్ పీజేఆర్ ఎన్‌క్లేవ్‌లోని శ్రీ జగద్రక్షక శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో ఈ వేడుకలు ప్రతీ ఏడాది ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా గురువారం ఉదయం పందిరి వేయడం, అటుకులు వేయడం, శ్రీ సీతారాములవారిని పెళ్లి కూతురు, కుమారున్ని చేశారు. అయ్యప్ప మహిళా విభాగం వారిచే సందరకాండ పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, అర్చకులు ఉన్నారు.

రూ.109.61 కోట్ల ఆస్తిపన్ను వసూలు

- గ్రేటర్‌లో చందానగర్ సర్కిల్‌ది 4వ స్థానం



చందానగర్ సర్కిల్-21 కార్యాలయం

చందానగర్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): ఆస్తిపన్ను వసూలులో చందానగర్ సర్కిల్ ఓ రికార్డు సాధించింది. సర్కిల్‌లోని రెవెన్యూ విభాగం అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టిసారించడంతో జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు ఇచ్చిన టార్గెట్‌ను ఛేదించుకుంటూవస్తున్నారు. ఈ ఏడాది అధికారులు ఇచ్చిన టార్గెట్ కంటే అదనంగా రూ.61లక్షలు వసూలు చేశారు. 2025 ఆర్థిక సంవత్సరం మార్చి 31నాటికి రూ.109కోట్లు వసూలు చేయాలని అధికారులు నిర్ణయించారు. మార్చి చివరి నాటికి 109.61 కోట్లు వసూలు చేశారు. గతేడాది రూ.107కోట్లు టార్గెట్ ఉండగా అదనంగా రూ.76 లక్షలు వసూలు చేశారు. దీంతో రెవెన్యూ విభాగం అధికారులు, సిబ్బందిని ఉప కమిషనర్ పి.మోహన్‌రెడ్డి అభినందించారు.

రూ.8 కోట్ల మొండి బకాయిలు

సర్కిల్ పరిధిలోని మాదాపూర్, హఫీజ్‌పేట్, మియాపూర్, కొండాపూర్ డివిజన్లలో మొండి బకాయిలు అధికంగానే ఉన్నాయి. సుమారుగా రూ.8కోట్ల బకాయిలు ఉండగా వసూలుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లారు. కొన్ని దీర్ఘకాలం బకాయిలు ఉండగా మరికొన్ని 5 నుంచి 8 సంవత్సరాలకు సంబంధించినవి ఉన్నాయి. 100కు పైచిలుకు మంది మొండి బకాయిదారులు ఉన్నారు. వారుకూడా ధనవంతులే.

వినూత్న రీతిలో కార్యాచరణ

మొండి బకాయిదారులకు పదేపదే పన్ను చెల్లించాలని జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది మోటివేషన్ చేశారు. వారు స్పందించకపోవడంతో వారికి రెడ్ నోటీసులు జారీ చేశారు. దీంతో కొందరు పన్ను చెల్లించారు. మరికొన్ని కమర్షియల్‌కు సంబంధించిన వారి షాపుల ముందు జేసీబీతో గుంతలు తవ్వి కొనుగోలు దారులు వెళ్లకుండా చేయడంతో దిగివచ్చి ఆస్తి పన్ను చెల్లించారు.

ఆస్తిపన్నుపై ప్రేరణ కల్పించాం



ఆస్తి పన్ను చెల్లించి జీహెచ్ఎంసీకి అభివృద్ధికి సహకరించాలని పదేపదే పన్ను చెల్లింపుదారులను కలిసి వివరించడంతో పాటు వారికి ప్రేరణ కల్పించాం. కొందరు స్పందించారు. మరికొందరిపై వినూత్న రీతిలో కార్యక్రమాలు చేపట్టి వసూలు చేశాం.

- పి.మోహన్‌రెడ్డి,
ఉపకమిషనర్, చందానగర్ సర్కిల్-21



లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, ఏప్రిల్3 (ఆంధ్రజ్యోతి): పేద, మధ్యతరగతి ప్రజలకు ఆస్పత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్నవారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. కొండాపూర్ డివిజన్ ప్రేమ్‌నగర్ కాలనీకి చెందిన సునీల్‌కుమార్, హఫీజ్‌పేటకు చెందిన పేరుమరావు అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో వారికి మంజూరైన రూ.50వేలు, రూ.30వేల చెక్కులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతి అన్నారు. నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయనిధి భరోసా ఇస్తుందన్నారు. ప్రస్తుతం అందిస్తున్న ఆర్థిక సాయం పెంచేలా త్వరలో సీఎంను కలిసి వినతి పత్రం ఇస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సంజీవరెడ్డి, నాయినేని చంద్రకాంత్‌రావు, పాతూరి వెంకట్‌రావు తదితరులు పాల్గొన్నారు.



వెంకటపాపయ్యనగర్‌లో కార్పొరేటర్ పాదయాత్ర చేస్తూ సమస్యలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

వెంకటపాపయ్య నగర్‌లో కార్పొరేటర్ పాదయాత్ర

హైదర్‌నగర్, ఏప్రిల్3 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ వెంకటపాపయ్యనగర్‌లో డ్రైనేజీ, రోడ్ల సమస్యలపై స్థానికులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురావడంతో దీనికి స్పందించిన ఆయన బుధవారం కాలనీలో పాదయాత్ర చేసి సమస్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వెంకటపాపయ్యనగర్‌లో డ్రైనేజీ లైను, సీసీరోడ్ల ప్యాచ్‌వర్క్ పనులు పూర్తిచేయాల్సి ఉందని, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో పనులు పూర్తిచేయిస్తామన్నారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, జనార్దన్‌రావు, దేవేందర్ రావు నరసింహులు, జీవన్‌రెడ్డి, విక్కీ, ఎల్లయ్య,వెంకటస్వామిగౌడ్, అశోక్, వెంకట్‌రెడ్డి, అంకంరావు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్‌ను కలిసిన అపార్ట్‌మెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్

మియాపూర్, ఏప్రిల్3(ఆంధ్రజ్యోతి): డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామని మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. గురువారం మియాపూర్ శ్రీల గార్డెన్ కాలనీలో లక్ష్మీ ఇంపీరియా అపార్ట్‌మెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఎన్నుకోబడిన అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన అసోసియేషన్‌కు కార్పొరేటర్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్ధన్, సభ్యులు రాజేందర్‌నాయుడు, సతీష్‌బాబు, మధుకర్‌రెడ్డి, సుబ్బారావు, శంకర్, ఆనంద్, రమేష్, వీరయ్యచౌదరి, వెంకట్, రాజేష్, ముప్పరాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు నీటిని సంరక్షించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న బెటాలియన్ కమాండెంట్ రామకృష్ణ

గచ్చిబౌలి ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు నీటిని సంరక్షించుకోడం అలవర్చుకోవాలని బెటాలియన్ కమాండెంట్ రామకృష్ణ సిబ్బందికి పిలుపునిచ్చారు. బెటాలియన్‌లో వాటర్ ఎయిడ్ అనే స్వచ్ఛంద సంస్థ ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని నీటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. నీటి సంరక్షణ ఇంకుడు గుంతల ఏర్పాటు వంటి చర్యలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటినుంచి ప్రతి ఒక్కరు నీటిని వృథాకానివ్వరాదని సూచించారు. ముఖ్యంగా ఇంకుడు గుంతలు తప్పనిసరిగా తవ్వుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వాటర్ ఎయిడ్ సంస్థ కోఆర్డినేటర్ పి.కృష్ణ, బెటాలియన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో తప్పులుంటే సవరిస్తాం: ఉప కమిషనర్

గచ్చిబౌలి ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం ఓటరు జాబితా తయారీ కోసం అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఎన్నికల నిర్వహణ, శేరిలింగంపల్లి ఉప కమిషనర్ ప్రశాంతి అన్నారు. గురువారం శేరిలింగంపల్లి సర్కిల్ కార్యలయంలో నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాబితాలో తప్పులున్నాయనే నాయకులు అందుకు సరైన ఆధారాలతో తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ముఖ్యంగా చనిపోయిన వారి జాబితా కూడా అందజేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. మృతుల కుటుంబాల నుంచి లభించిన పత్రాలను తీసుకొని తొలగించే ప్రయత్నం చేస్తామని నాయకులకు హామీనిచ్చారు. ఒకరికి నియోజకవర్గంలో ఒక ఓటును కలిగి ఉండాలని, కొందరికి రెండు మూడు ఓట్లు ఉన్నట్లు వస్తున్న ఫిర్యాదులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఒకటికి కంటే ఎక్కువ ఉంటే తొలగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా 19 సంవత్సరాలు నిండిన ప్రతీ యువకుడు, యువతి ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని కొత్త వారు ఉంటే వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం, సీపీఐ, సీపీఎం, ఎంసీపీఎం, తెలుగుదేశం తదితర పార్టీల నాయకులు, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉప కమిషనర్ ప్రశాంతి

ఐఎన్‌టీఎస్ఓ పరీక్షలో శ్రీచైతన్య విద్యార్థుల సత్తా

హైదర్‌నగర్, ఏప్రిల్3(ఆంధ్రజ్యోతి): నిజాంపేటలోని శ్రీచైతన్య పాఠశాలలో నిర్వహించిన ఐఎన్‌టీఎస్ఓ పరీక్షలో 248 మంది విద్యార్థులు తమ సత్తా చాటారు. ఇందులో భాగంగా సి4 ఐపీఎల్ నుండి జీవనమాలి గ్రాండ్ ప్రైజ్ ల్యాప్‌ట్యాప్, 4వ తరగతి నుండి మోక్షిత్ దాస్ ప్రథమ బహుమతి ట్యాప్, ఐదుగురు ప్రథమ బహుమతులు, కన్సోలేషన్ బహుమతులు 69మంది అందుకున్నారు. 8మంది స్పెషల్, 248మంది గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఏజీఎం శివరామకృష్ణ ఆర్ఐలు పద్మజ, శ్రీనివాస్‌రెడ్డి, కోఆర్డినేటర్ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ సింధుష, అకడమిక్ డీన్ సునీల్ అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ఐలు, ప్రిన్సిపాల్